TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 156 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, మే 07, 2024 | పేజీలు : 05 | వెల రూ. 5.00/-

## రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం



- దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం
- రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి
- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి


2

**భోపాల్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**
కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## ఆర్థిక నిర్వహణలో వైకాపా విఫలం

### పూర్తి అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వం

- అవినీతి నిర్వహణలో మాత్రం సక్సెస్
- మూడు రాజధానుల పేరిట రాజధానికి ఎసరు
- మద్యనిషేధం పేరుతో సంత మద్యం వ్యాపారం
- పోలవరానికి డబ్బులు ఇచ్చిన పూర్తికాని వైనం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఎపిలో అభివృద్ధి సాధ్యం
- రాజమండ్రి సభతో ప్రధాని మోడీ పిలుపు




టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని ప్రదాని పేర్కొన్నారు. అయితే అలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం అప్పల ఊబిలో నెట్టిందని విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్బంగా ప్రధాని మోదీ.. నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ నేలపై నుంచే సరికొత్త చరిత్రను లిఖించబోతున్నామన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మే 13వ తేదీన ఏపీలో కొత్త ఆధ్యాయం మొదలు కాబోతుందని తెలిపారు.

2

- రాజమహేంద్రవరం, పీపుల్స్ మోటివేషన్

## ప్రచారం ఉధృతం చేసిన జగన్

- సుడిగాలి ప్రచారంతో దూకుడు
- రానున్న ఎన్నికలు ఐదేళ్ల భవిష్యత్‌కు నిదర్శనం
- బాబు పేరు చెబితే ఒక్క మంచిపని గుర్తుకు రాదు
- బాపట్ల జిల్లాలో రోడ్‌షోలో జగన్

**బాపట్ల,మే 6(పీపుల్స్ మోటివేషన్) :**
ఏపీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని రేపల్లెలో సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ..



త్వరలో జరుగబోయే ఎన్నికలు ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కావని.. ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్‌ను నిర్ణయించబోయేవన్నారు. జగన్‌కు ఓటేస్తేనే ప్రస్తుత పథకాలు కొనసాగుతాయని.. బాబుకు



ఓటువేస్తే ముగింపేనన్నారు. బాబును నమ్మడమంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమేనన్నారు. సాధ్యం కాని హామీలను గుప్పించి మోసం చేస్తున్నారని.. అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

6

## ఎపి కొత్త డిజిపిగా హరీష్ గుప్తా

- తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం




**అమరావతి,మే 6(పీపుల్స్ మోటివేషన్) :**
ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా హరీష్ గుప్తా నియామకం అయ్యారు. తక్షణమే విధుల్లో చేరాలని ఈసీ ఆదేశించింది. సాయంత్రం 5 గంటల లోపు బాధ్యతలు తీసుకోవాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొంది ఈసీ. ఎన్నికల్లో పక్షపాతవైఖరిని అవలంబిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని ఆ పదవి నుంచి బదిలీచేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించగా.. రవికుమార్ గుప్తా పేరును డీజీపీగా సెలక్ట్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఈసీ.. సాయంత్రం లోగా డీజీపీగా పదవీ బాధ్యతలు చేపట్టాలని స్పష్టం చేసింది.

## జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు

- ప్రభుత్వంపై కోపాన్ని ఓట్ల రూపంలో చూపించాలి
- రైతుల పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు
- ప్రజల ముందే తగులబెట్టిన చంద్రబాబు

**కర్నూలు, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

సైకో జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దని.. రాష్ట్ర ప్రభుత్వంపై కోపాన్ని, ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో చూపించాలని ప్రజలకు తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల జిల్లా పాణ్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ఆయన మాట్లాడారు. రైతుల పాసు పుస్తకాలపై జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఓ పాసు పుస్తకం ప్రతిని ఆయన చించి తగులబెట్టారు. 'రాష్ట్రంలో వ్యవస్థలన్నీ సర్వనాశనం చేశారు. కోడికత్తి, గులకరాయి నాటకాలాడారు. జగన్ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ప్రజా వేదికను కూల్చేసి విధ్వంసానికి నాంది పలికారు. రాయలసీమలో 198 ప్రాజెక్టులు పూర్తిగా రద్దు చేశారు. ఐదేళ్లు జగన్ పరదాలు కట్టుకొని తిరిగారు. అబద్దాలు చెప్పి ఇంకెంతకాలం మోసం చేస్తారు? మీ పాసు పుస్తకాలపై ఆయన ఫొటో ఎందుకు?అందుకే దాన్ని చించి తగులబెడుతున్నా. మీ భూములన్నీ కాజేస్తే చూస్తూ ఊరుకోవాలా?ఆస్తులు కొట్టేసేవాడు కావాలా? ఆస్తులు పెంచేవాడు కావాలా? జగన్ దోచేసిన డబ్బు ప్రజలకు చేరాలి. అందుకే నేను పోరాడుతున్నానని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టూ పూర్తిచేయలేని అసమర్థుడు జగన్. ఆయన మానసిక స్థితిని అధ్యయనం చేస్తే నార్సి విధానమని తేలింది. ఆ స్థితి ఉంటే వాళ్లు చెప్పిందే చేయాలి.. లేకపోతే దాడి చేసి చంపేస్తారు. మీ జీవితాలను మార్చే సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొస్తున్నా.. దీనికి మోదీ గ్యారంటీ కూడా కలుపుతున్నా' అని చంద్రబాబు అన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాకా పులివెందుల లో ఎదురుగాలి వీస్తోందని, దీంతో ఆయన ఫ్రెస్టేషన్‌లోకి వెళ్లిపోయారని చంద్రబాబు నాయుడు అన్నారు. పాణ్యం నియోజకవర్గం చెన్నమ్మ సర్కిల్‌లో ఆయన ప్రజాగళం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టులకు మరమ్మతులు చేయక పోవడంతో కొట్టుకుపోయాయని, జే బ్రాండ్ స్మశానంకు పంపే బ్రాండ్ జే బ్రాండ్ డబ్బులు జగ్గా బాయ్‌కి వెళ్తున్నాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో జే బ్రాండ్ పని అయిపోయిందని చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. జే బ్రాండ్‌ను స్మశానానికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మండిపడ్డారు. దాని వల్ల మీ ఇళ్లు, పొలం ఏవీ మీ పేరు మీద ఉండవని ప్రజలకు సూచించారు. దానికి సంబంధించిన జీవో ప్రతులను చంద్రబాబు తగల బెట్టారు. సీఎం జగన్ సైకో అని విమర్శించారు. అబద్దాలు చెప్పి, చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు మరమ్మతులు చేయక పోవడంతో కొట్టుకుపోయాయని వివరించారు. పాన్యం ఎమ్మెల్యేగా గౌరు చరితా రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించండితో గెలిపించాలని ప్రజలను చంద్రబాబు కోరారు.



## రాజకీయాల్లో వారసత్వం ఒక్కరిదే

- వైఎస్ వారసుడిగా తనకు పేటెంట్
- ఒకరు రాజకీయాల్లో ఉంటే..మరొకరు వ్యాపారంలో ఉండాలి
- షర్మిలను ఉద్దేశించిన జగన్ వ్యాఖ్యలు
- బాబు చేతిలో షర్మిల కీలు బొమ్మని వ్యాఖ్య

7

02 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం

- దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం
- రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి
- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి




**భోపాల్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్నాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు. ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బ్జడెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు. దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల నాలుగవ దశలో మే 13న రత్లాంలో పోలింగ్ జరగనున్నది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కాంతిలాల్ భూరియా పోటీ చేస్తుండగా బిజెపి తరఫున అనితా నగర్ సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు.

## కేంద్ర పథకాలు జగన్ సొంత సోకులు

- వికసిత భారత్‌లో మనమూ భాగస్వామ్యం అవుదాం
- రాజమహేంద్ర సిభలో జగన్‌పై పవన్ నిప్పులు

**రాజమహేంద్రవరం, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ సీఎం జగన్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి పడకేసిందని వివరించారు. రాజమహేంద్రవరంలో జరిగిన ప్రజాగళం సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సొంత పథకాలుగా సీఎం జగన్ బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. వాటికి జగనన్న కాలనీలు అని పేరు పెట్టుకున్నారని విమర్శించారు. జగన్ హయాంలో కుంభకోణాలకు లెక్కే లేదని తెలిపారు. మోదీ వికసిత్ భారత్ కలలో తాము కూడా భాగస్వాములు అవుతామని స్పష్టం చేశారు.'దేశానికి అభివృద్ధితోపాటు గుండె ధైర్యం అవసరం అని, శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే గుండె ధైర్యం కావాలని పవన్ కల్యాణ్ అభిప్రాయ పడ్డారు. మోదీ లాంటి నేత కేంద్రంలో ఉండటంతో గత పదేళ్లుగా భారత్ వైపు చూడాలంటే మిగతా దేశాలు భయపడుతున్నాయని వివరించారు. మోదీ గొంతెత్తితే దేశంలోని అణువణువూ స్పందిస్తోంది' అని స్పష్టం చేశారు. హిమాలయ పర్వతాలంత ఎత్తైన జాతీయత మాకు ఉంది.. మోదీ ముందుండి ఏపీని నడిపించాలని కోరారు. గతంలో పద్మ అవార్డులు రాజకీయాలు చేసే వారికి మాత్రమే వచ్చేవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో అర్హులకు పద్మ అవార్డులు దక్కుతున్నాయని పేర్కొన్నారు. 135 పద్మశ్రీ అవార్డులు దక్షిణ భారతీయులకు ఇచ్చిన ఘనత మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. భారత్ శక్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడు మోదీ అని స్పష్టం చేశారు. విష ఘడియలు నుంచి అమృత ఘడియలు వైపు మోదీ తీసుకువెళ్లాలని.. మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతున్నారు అని' స్పష్టం చేశారు. జగన్ ఐదు కోట్ల మందిని హింసిస్తున్నాడని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. జగన్ అవినీతి పాలన అంతమొందించేందుకు మోదీతో కలిసి పనిచేస్తున్నాం అని వివరించారు. అయోధ్యకు శ్రీరామచంద్రుడిని తీసుకొచ్చిన మహానుభావుడు మోదీ అని' పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు.

# ఆర్థిక నిర్వహణలో వైకాపా విఫలం










- అవినీతి నిర్వహణలో మాత్రం సక్సెస్
- పూర్తి అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వం
- మూడు రాజధానుల పేరిట రాజధానికి ఎసరు
- మద్యనిషేధం పేరుతో సంత మద్యం వ్యాపారం
- పోలవరానికి డబ్బులు ఇచ్చిన పూర్తికాని వైనం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఎపిలో అభివృద్ధి సాధ్యం
- రాజమండ్రి సభతో ప్రధాని మోడీ పిలుపు

**రాజమహేంద్రవరం, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని ప్రదాని పేర్కొన్నారు. అయితే అలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం అప్పుల ఊబిలో నెట్టిందని విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ నేలపై నుంచే సరికొత్త చరిత్రను లిఖించబోతున్నామన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మే 13వ తేదీన ఏపీలో కొత్త ఆధ్యాయం మొదలు కాబోతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీని ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని చెప్పారు. ఈ వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి గతి తప్పిందని.. ఇంకా చెప్పాలంటే ఈ వైసీపీ ప్రభుత్వం తిరోగమనం బాట పట్టించిందని ప్రధాని మోదీ విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఏపీలో మద్యనిషేధమని చెప్పి ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అలా అధికారంలోకి వచ్చి.. అనంతరం మద్యం సిండికెట్‌గా తయారయ్యారని విమర్శించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జెట్ స్పీడ్‌లో పరిగెత్తిందన్నారు. మూడు రాజధానులు చేస్తామని.. ఒక్కటి కూడా నిర్మించలేదని తెలిపారు. అయితే మూడు రాజధానుల పేరుతో వైసీపీ లూటీ చేసిందని మోదీ ఆరోపించారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ తెలియదన్నారు. అయితే వైసీపీకి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ మాత్రం అంతగా తెలియదని వ్యంగ్యంగా అన్నారు. ౖరాష్ట్ర ఖజానాను ఈ వైసీపీ ప్రభుత్వం ఖాళీ చేసిందని మండిపడ్డారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రం భావించిందని.. కానీ కేంద్ర నిధులను ఈ వైసీపీ సర్కారు అందుకో లేకపోయిందన్నారు. పోలవరానికి కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. అయితే ఈ వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిగా ఆపేసిందన్నారు. మోదీ గ్యారెంటీ.. బాబు నాయకత్వం, పవన్ విశ్వాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన యువతకు నెలవని మోదీ అభివర్ణించారు. అలాంటి రాష్ట్రంలో వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా.. అవినీతి మాత్రం వంద శాతమని మోదీ చమత్కరించారు. ఆంధప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే.. డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమన్నారు. కేంద్ర ప్రాజెక్టులను సైతం ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇక కాంగ్రెస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ పార్టీ తన 10 ఏళ్ల పాలనలో దేశాన్ని అథోగతి పాలు చేసిందని మోదీ గుర్తు చేశారు. అయితే ఈడీ ఈడీ అంటూ ఇండియా కూటమి ఒకటే గగ్గోలు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద గుట్టల కొద్దీ నగదు బయట పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద దొరికిన నగదును మిషన్లు సైతం లెక్క పెట్ట లేకపోతున్నా యన్నారు. ఇక జార్ఖండ్‌లోని కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద కట్టలకొద్దీ నగదు దొరికిందని మోదీ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లలోనే ఎందుకు గుట్టలుగా నగదు దొరుకుతోందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశ్నించారు. అయితే ఈ గుట్టల కొద్దీ దొరుకుతున్న నగదుపై ఆ పార్టీ రాకుమారుడు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు దోచుకున్న నగదును పేదలకు ఎలా పంచాలో ఆలోచిస్తున్నామన్నారు. అయోధ్య రాముడి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిందని మోదీ గుర్తు చేశారు. అయితే సమస్యలను అవకాశాలుగా మార్చుకోవచ్చు.. అదీ ఓటు ద్వారా మాత్రమే సాధ్యమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం వేమగిరిలో జరిగిన కూటమి బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీని శాలువా కప్పి సన్మానించిన పవన్ కళ్యాణ్.. ప్రధానికి పాదాభివందనం చేశారు. అలా చేయవద్దని పవన్ కు మోదీ సూచించారు. అంతకుముందు మోదీని సన్మానించిన టీడీపీ నేత లోకేశ్.. ఆయనకు వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టింది. కేంద్ర ప్రభుత్వం పోలవరం కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చింది. అయినా వైసీపీ ప్రభుత్వం పోలవరం పనులు పూర్తి చేయలేదు. ఇప్పుడు రైతులు నీళ్ల కోసం తిప్పలు పడుతున్నారు. పంటకు సరైన మద్దతు ధర కూడా దొరకడం లేదు' అని మోదీ అన్నారు. జూన్ 4 తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అన్ని సమస్యలను దూరం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ రామచంద్రుడి పాత్రను సినిమాల్లో పదే పదే ధరించి ఆ రూపాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. ఇటు బీజేపీ అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించగలిగింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం దాన్ని బహిష్కరించింది. ఈసారి ఏపీకి మోదీ గ్యారంటీ ఉంది.. చంద్రబాబు నాయకత్వమూ ఉంది. ఇంకా పవన్ కల్యాణ్ విశ్వాసమూ ఉంది. రాజమండ్రి నుంచి డి. పురందేశ్వరి, నరసాపురం నుంచి భూపతి రాజు శ్రీనివాస వర్మ, కాకినాడ నుంచి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఏలూరు నుంచి పుట్టా మహేశ్ యాదవ్, అమలాపురం నుంచి గంటి హరీశ్ మాధుర్ ను ఎంపీ అభ్యర్థులుగా గెలిపించండి. వీరికి భారీ మెజారిటీ గెలిపించండి. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను కూడా గెలిపించి ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులుపెట్టేలా ఆశీర్వదించండి' అని ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు, పురంధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో.. కవితకు దక్కని ఊరట

- బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ
- పలుమార్లు బెయిల్ దరఖాస్తుల తిరస్కరణ

**న్యూఢిల్లీ, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదురయ్యింది. బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది. ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశాలు అస్సలు కనిపించట్లేదు. తనకు బెయిల్ మంజూరు చేయాలని సీబీఐ ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తిరస్కరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ రెండింటినీ కోర్టు కొట్టేసింది. దీంతో కవితకు మరో బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది. కాగా.. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేయడానికి అధిష్టానం కవితను స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని కోర్టుకు తెలియజేస్తూ.. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని చెప్పినప్పటికీ రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. మరోవైపు.. మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ అర్హత ఉందన్న విషయాన్ని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఇదివరకే న్యాయస్థానం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇవాళ కవిత బెయిల్‌పై రౌస్ ఎవిన్యూ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా.. తిరస్కరిస్తూ తీర్పును వెలువరించారు. కాగా.. లిక్కర్ కేసులో మార్చి 15న కవితను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అలాగే తీహార్ జైల్లో ఉన్న ఆమెను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. గత నెల 22న రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరుగ్గా న్యాయమూర్తి కావేరీ బవేజా తొలుత మే-02కు తీర్పు రిజర్వు చేశారు. అయితే మే2న తీర్పు వస్తుందని అంతా భావించగా.. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే6కు రిజర్వ్ అయ్యింది. ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒకవేళ కవితకు బెయిల్ లభిస్తే జ్యుడీషియల్ రిమాండ్ నుంచి మినహాయింపు లభిస్తుందని అందరూ భావించారు కానీ.. అదేమీ జరగలేదు. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా కోర్టు తిరస్కరిస్తూనే ఉన్నది. ఆ మధ్య తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని బెయిల్ మంజూరు చేయాలని కోరినప్పటికీ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరగా కోర్టు తిరస్కరించింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మే । 07 । 2024
జనరల్ న్యూస్
03

# అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం





- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- వైసీపీని వీడి టిడిపిలో చేరిన 14వ వార్డు యువకులు

**కర్నూలు, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

అందరం కలిసికట్టుగా ఉండి రాష్ట్రాన్ని కాపాడుకుందామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. తెలుగుయువత నగర అధ్యక్షుడు శివప్రసాద్ ఆద్వర్యంలో 14వ వార్డు వైసీపీకి చెందిన షేక్ బాబు, తెలుగుచందు, షేక్ అబేద్, షేక్ అక్బర్, మాలిక్, షేక్షాతో పాటు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల్లో రాష్ట్రం అల్లకల్లోలం అయ్యిందన్నారు. అన్ని వర్గాలు నష్టపోయాయని, పన్నులు, విద్యుత్ చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వైసీపీ పాలన చూసిన ప్రజలు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఇక కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సమస్యలన్నీ తీర్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. నగరంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. గౌండా, ఎలక్ట్రిసిటీ, ప్లంబర్ కార్మికులకు నిత్యం పని దొరికేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న తనను ప్రజలందరూ దీవించి ఎమ్మెల్యే చేయాలని కోరారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పనితీరు ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షుడు అబ్బాస్, టిడిపి నాయకులు తెలుగు మహేష్, రఘునాథ్ సింగ్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ విధ్వంస పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళింది





- వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి లో 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది
- జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, ప్రజల తలపై అప్పు మోపాడు
- రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ ల కంటే అత్యధికంగా వెనుకబడిన పార్లమెంట్ కర్నూలు పార్లమెంట్
- కూటమి అధికారంలోకి వస్తే కర్నూలు పార్లమెంట్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది
- సొంత కుటుంబాన్ని పాలించలేని జగన్ కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదు
- ఆలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి వీరభద్రగౌడ్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు

**ఆలూరు, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు.. కర్నూలు జిల్లా ఆలూరు మండలంలోని పెద్ద హొతూరు గ్రామంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆలూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ తో కలిసి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ విధ్వంస పాలనలో రాష్ట్రం అంధకారంలో కి వెల్లిందని ఆరోపించారు..రాష్ట్రాన్ని పాలించడంలో జగన్ విఫలం చెందాడని, వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి లో 20 ఏళ్ళు వెనక్కి వెల్లిందని విమర్శించారు.. నవరత్నాలు, పథకాల పేరుతో జగన్ 15 లక్షల కోట్లు అప్పు చేసి, ప్రజల పై అప్పు మోపాడని మండిపడ్డారు..సొంత కుటుంబంలోని ముగ్గురిని పాలించలేకపోయిన జగన్.. రాష్ట్రాన్ని ఎలా పాలిస్తాడని ప్రశ్నించారు.. ఇక తను ఓ సామాన్యుల కుటుంభం నుంచి వచ్చిన తనకు ప్రజల కష్టాలు తెలుసని.. తాను ఎంపీ గా గెలుస్తే సమస్యల పై పోరాడుతానని నాగరాజు హామీ ఇచ్చారు.. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ వీరేశ్, ఎం.పీ.టీ.సీ చిన్న యాదవ్, మాజీ జెడ్పీటీసీ రాం బీమ్ నాయుడు, మాజీ సర్పంచ్ తిమ్మప్ప తో పాటు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బుగ్గన గెలుపుకు తనయుడు అల్లుడు ప్రచారం

**బేతంచర్ల, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచర్ల పట్టణంలోని బైటిపేట కాలనీలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డిని గెలిపించాలని తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి,అల్లుడు అనిరుద్దీన్ రెడ్డి సోమ వారం ముమ్మర ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు బుగ్గన అర్జున్ రెడ్డి అనిరుద్దిన్ రెడ్డికి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్థానిక మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తో కలిసి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,బేతంచెర్ల పట్టణఅభివృద్ధిని,విద్యాభివృద్ధి చేసిన కృషిని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డిని,ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అడపాల తిరుమలేష్,సిహెచ్ వెంకటరామిరెడ్డి, పిఓ భాస్కర్ రెడ్డి,సిహెచ్ బుసిరెడ్డి,నంగనాయి శ్రీనివాసులు,కే మహేశ్వరరెడ్డి,పిట్టల సుభాన్, పిట్టల జాకీర్ హుస్సేన్,రాఘవేంద్ర రెడ్డి,భరణి కుమార్, నాగభూషణం రెడ్డి,డ్రైవర్ అబ్దుల్లా,వెంకటేశ్వర్లు, దాసరి రవి,దాసరి మద్దిలేటి,జి సంజీవుడు, తదితరులు పాల్గొన్నారు.




## మత్స్యకారుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన వైసీపీ జగన్ మోహన్ రెడ్డి

- వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు జీవనోపాధి కరువు
- కుదేలైన చేపల వేట



**శిరువెళ్ల, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

శిరివెళ్ల మండల వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు జీవనోపాధి కరువై పోతున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మత్స్యకార అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన శిరివెళ్లలోని బేస్తకాలనీ తెలుగు పీటలలో తెలుగుదేశం పార్టీ స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సోమవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఉమ్మడి మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. టిడిపి చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరచి గ్రామాల్లోని మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించకుండా కనీస సౌకర్యాలు కల్పించలేని వైసీపీ పాలన పై చేపల వలలు, చేపల బుట్టలు చూపిస్తూ కాలనీ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చెరువులలో నీరు ఉంటుందని, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి చేపల పెంపకం చేపడితే చెరువుల్లో నీరు కరువై మత్స సంపద కనుమరుగవుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పెట్టిన పెట్టుబడులు రాక మత్స్యకార కుటుంబాలు కరువు కోరల్లో చిక్కుకొని ఉపాధి అవకాశాలు లేక కుటుంబాలు కష్టాల్లో ఉన్నాయని ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ గారి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఘన విజయం అందించాలని మత్స్యకార సంఘం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. మత్స్య సహకార సంఘ సెక్రెటరీ తెలుగు నాగ లింగమయ్య (పెదరాయుడు), కే బాలచంద్రుడు మాజీ ఎంపీటీసీ. ఎస్ నాగలింగమయ్య సి నవీన్, సి నాగలింగమయ్య,సి శివ, మద్దేల సుబ్బరాయుడు, కృష్ణ ఇతర మత్స్యకార కుటుంబ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబును మళ్ళీ రప్పిద్దాం

- ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బుజ్జమ్మ

**దేవనకొండ, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**







ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం నందు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బుజ్జమ్మ ఆధ్వర్యంలోఇంటిట ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది తెలుగుదేశం పార్టీ గెలుపు కొసం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కప్పట్రాల భోజమ్మ దంపతులు మరియు ఎన్డీయే కూటమి అయిన జనసేన. బీజేపీ.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు క్రమంలో పాల్గొన్నారు దీపన గుర్తి పి కోటకొండ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ బాబును మళ్ళీ రప్పిదం బాబు వస్తున్నాడు అంటూ ప్రజలకు ధైర్యాన్ని నింపుతూ మన ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వీర భద్ర గౌడ్ మరియు ఎంపీ అభ్యర్థి పంచ లింగాల నాగరాజు గెలుపు కోసం రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలి అని ప్రజలను కోర్యారు అలాగే బాబు వస్తున్నాడు అంటూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది మహిళా శక్తి.ఉచిత బస్సు ప్రయాణం. ఏడాదికి 3గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇచ్చి ప్రతి పట్టా ధార్ పాస్ బుక్ రైతు కు పెట్టుబడి కింద 20,000ఇస్తారు అని తెలిపారు మొదటి సంతకం మెగా డీఎస్సీ మరియు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఈ టిడిపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్టర్ల బుజ్జమ్మ రామచంద్ర నాయుడు, మరియు ఎంపీటీసీలు మండల టిడిపి సీనియర్ నాయకులు సర్పంచులు నందమూరి అభిమానులు టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన జడ్పిటిసి కిట్టు

**దేవనకొండ, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**



సోమవారం రోజు దేవనకొండ మండలంలోని సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రతి ఇంటింటికి గడప గడపకి వీధి వీధికి తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తూ జగనన్న మేనిఫెస్టోని వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి బూసినేని వీరుపాక్షి కి ఓటు వేసి మరియు ఎంపీ అభ్యర్థి అయినటువంటి బివై రామయ్య కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పిటిసి అయినటువంటి కిట్టు ప్రజలకు తెలియజేశారు వినిపించేదే ఒకటే మాట ఫ్యాన్ గుర్తుకి మన ఓటు మా నమ్మకం నువ్వే జగన్ మళ్లీ నువ్వే రావాలి జగన్ అని జోరుగా సాగుతున్న దేవనకొండ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం లిమేము సిద్ధం మా బూత్ అంత సిద్ధం అంటూ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు వైసీపీ మండల నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీతో పొత్తును ముస్లింలు స్వాగతిస్తున్నారు

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- కల్లూరు దర్వాజా, లక్ష్మీనగర్లో టి.జి భరత్ భరోసా యాత్ర





**కర్నూలు, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

బీజేపీతో టిడిపి పొత్తును ముస్లింలు స్వాగతిస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 8వ వార్డు కల్లూరుదర్వాజా, 24వ వార్డు లక్ష్మీనగర్లో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ ప్రభుత్వం ఆపేసిన సంక్షేమ పథకాలు మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలుచేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి, జనసేన, బీజేపీ పొత్తు ఎలాంటి పరిస్థితుల్లో కుదిరిందో ముస్లింలు గ్రహించారన్నారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలంటే అందరూ ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందని తనను కలిసిన ముస్లిం సోదరులు చెప్పినట్లు టి.జి భరత్ పేర్కొన్నారు. బీజేపీతో టిడిపి కలిసి ఉన్నప్పుడే ముస్లింలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రంజాన్ తోఫా, షాదీ ముబారక్ పథకాలు అందడం లేదన్నారు. ఈ పథకాలు అందకపోవడం వల్ల ముస్లింలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెప్పారు. కర్నూలు నగరంలో ఉన్న ముస్లింలు తనకు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నారని టి.జి భరత్ అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. తాను గెలిచిన తర్వాత కర్నూలు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తరలివచ్చి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, రవనమ్మ, టిడిపి నాయకులు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రచారం

**రుద్రవరం, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**



తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ఎంచుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా గెలుపే తమ లక్ష్యమని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులుయర్రం ప్రతాపరెడ్డి, జంగా వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని అప్పనపల్లె, గోనంపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతూ ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోను, బ్యాలెట్ కరపత్రాన్ని పంచుతూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి మన ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ ను భారీ ఆధిక్యంతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి జరగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి : బూసినేని వీరు పక్షి







- రైతులకు పెద్దపీట వేసిన ఘనత వైయస్ కుటుంబానిదే
- సుడిగాలి పర్యటన నిర్వహించిన భూషినేని వీరుపాక్షి
- నన్ను గెలిపిస్తే ప్రజాసేవ చేసుకుంటా బూసినేని వీరుపాక్షి

**దేవనకొండ, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించడం జరిగింది దేవనకొండ మండలంలోని వెంకటాపురం, కప్పట్రాళ్ల, బుర్రకుంట, కరివేముల గ్రామాల్లో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూసునేని వీరుపాక్షి వైఎస్ఆర్ పార్టీ జిల్లా నాయకులు కోట్ల హరిచక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగింది ఓటర్లను అభ్యర్థించడం జరిగింది ఎమ్మెల్యే అభ్యర్థి వీరుపాక్షి మరియు కోట్ల హరిచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి జరగాలన్న వ్యవసాయ రంగం అభివృద్ధి చెరగాలన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా ప్రతి పేదవాడికి వైద్యం చేరాలన్న సాంకేతిక విద్య విధానం అమలు జరగాలన్న 104, 108 సేవలు అందాలన్నా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అమ్మ ఒడి, మహిళలకు చేయుట, దర్జీలకు ?10,000 మరియు నాయిర్ బ్రాహ్మణులకు 10,000 రూపాయలు, రజకులకు పదివేల రూపాయలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణంగా పదివేల రూపాయలు, నాడు నేడు కింద స్కూళ్లను పునర్మానం మరియు నూతన విద్య విధానంను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు ఆరోగ్యశ్రీ విధానం ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం ధీటుగా అందే విధంగా చూసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబం దేని తెలియజేశారు. ప్రతి పేద వాడి సొంత ఇంటి కల నెరవేర్చినది వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ఇంటి వద్దకే రేషన్ బియ్యం వికలాంగులకు మరియు వితంతువులకు మరియు వృద్ధాప్య లకు మరియు వాలంటరీ వ్యవస్థ మరియు సచివాలయలు తీసుకువచ్చి గ్రామాల్లో సేవ అందించే అటువంటి సౌకర్యం కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు మెడికల్ కాలేజీలు మరియు హాస్పటలు విలేజ్ కి లేనట్లు మౌలిక వసతులు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. చేనేత కార్మికులకు 25వేల రూపాయలు కాపు సామాజిక వర్గానికి సంబంధించినటువంటి ఆదుకున్న ఘనత మన జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు మన జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన మొత్తం హామీలను 99% పూర్తిచేసిన ఘనతమన జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు మన జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నోసార్లు బటన్ నొక్కారు జగన్మోహన్ రెడ్డి సీఎం కావడానికి ప్రతి ఒక్క పేదవాడు జగన్మోహన్ రెడ్డి కోసం రెండుసార్లు బటన్ నొక్కాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు, జడ్పిటిసి మెంబర్ కిట్టు, మండల కన్వీనర్ తో పాలసీను, మోహన్ రెడ్డి, మధు మోహన్ రెడ్డి, అలార్దిన్నె ప్రభాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, నిజాలు రెడ్డి, నేలతలమారి సిద్ధ రాజారెడ్డి, హంపి రెడ్డి, ఎంపీపీ లుముంబా, ఎంకే కొట్టాల సర్పంచ్ గఫూర్, పొట్లపాడు సర్పంచ్ సోమిరెడ్డి, పొట్లపాడు ఆనంద్, కూకటికొండ బద్రి, కుంకునూరు మల్లీ రెడ్డి, వెంకటాపురం శంకరయ్య, పల్లె దొడ్డి నారాయణ, వైసిపి మండల గౌరవ అధ్యక్షులు టోపీ యూస్ ఆఫ్ వైయస్ఆర్సీపీ యువ నాయకుడు బంగారు రాజశేఖర్ చిన్నారెడ్డి జనార్దన్ నాయుడు మధు, శీను దేవనకొండ మద్దిలేటి, కబీర్దాస్ అంజి, జుబేర్ షాప్ బిటి ప్రసాద్ కందనాతి మళ్ళీ వీరేష్ రంగన్న కందనాతి శేఖర్ ఉరుకుందు, హుసేని, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచులు వైయస్సార్సీపి కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత వైసీపీదే: ఆదిమూలపు సతీష్





**కర్నూలు, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో కోడుమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ సోమవారం గడపగడపన తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సతీష్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి పొందిందని, సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందాయన్నారు. జగనన్న ప్రభుత్వంలో పల్లెలు పట్టణాలు శరవేగంతో అభివృద్ధి చెందాయని విద్యా ,వైద్యం, ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్ దే అని జగన్ చేసేది చెప్పాడని చెప్పింది 100% చేస్తాడు అని అన్నారు. తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టోలోనీ అన్ని పథకాలను తప్పక నెరవేర్చి పేదవాళ్ల పండగ ఉంటాడని చంద్రబాబు లాగా దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి అని తెలిపారు. చంద్రబాబు చేసిన కుట్రల వల్ల నేడు అవ్వ ,తాతలు, పెన్షన్ కోసం సచివాలయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని కాబట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న చంద్రబాబుకు తగిన గుణపాఠం ఓటు రూపంలో చెప్పి టిడిపి కూటమికి టిడిపి కూటమికి డిపాజిట్లు కూడా రాకుండా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి వై రామయ్య ,మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ, కొత్తకోట ప్రకాష్ రెడ్డి, జెడ్పిటిసి ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నెహమియా, జే సి ఎస్ కన్వీనర్ సత్యం రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు డి .వాసు, గార్గేయపురం సింగిల్ విండో ప్రెసిడెంట్ వినయ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, ఎల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ, ఆంజనేయ గౌడ,, నగేష్ రెడ్డి, శ్రీను, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కాపు బలిజ సంఘీయుల మద్దతు టిడిపి బిజెపి జనసేన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకే : కొట్టె మల్లికార్జున

**డోన్, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

బిజెపి యువ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాపు బలిజ సోదరీ, సోదరులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని వారి యొక్క అభివృద్ధికి దోహదపడే విధంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేసిన విషయం అందరికీ తెలిసిందే. డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు మరియు కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ.. 2014 సమైక్యాంధ్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు కాపు విద్యోన్నతి ,ఎన్టీఆర్ సివిల్స్ విద్యోన్నతి ద్వారా కాపు పేదవిద్యార్థులకు అండగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న కాపు విద్యార్థులు అందరికీ అండగా నిలిచారు.అలాగే కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తూ కాపు సంక్షేమం పేరిట సబ్సిడీ లోన్ లు ఇచ్చి కాపు , బలిజ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడంతోపాటు, కాపు భవన్ లను ఏర్పాటు చేసే దిశగా కాపులకు అన్ని విధాలుగా న్యాయం చేశారు. అదేవిధంగా కాపు బలిజల సామాజిక ,ఆర్థిక స్థితిగతులు తెలిసే విధంగా, వారికి రాజకీయంగా అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మంజునాథ కమిషన్ ను ఏర్పాటు చేశారు.






మంజునాథ కమిషన్ రిపోర్ట్ ప్రకారం కాపులకు బి సి ఎఫ్ కోటాలో కాపు బలిజలను బీసీలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యేకత తరగతిలో చేర్చి ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా శాసనసభలో చట్టం చేసి కాపులకు అండగా నిలిచినటువంటి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ, మా మిత్రపక్ష నాయకులు జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నట్లు కోస్తాలో కాపులు,రాయలసీమలో బలిజలు యొక్క మద్దతు చంద్రబాబుకు ఉంటుందని బిజెపి యువ నాయకులు, కాపు యువ నేత కొట్టె మల్లికార్జున మీడియా వేదికగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 103వ చట్టం ద్వారా అగ్రవర్ణ పేదలకు కల్పించిన పది శాతం రిజర్వేషన్స్ లో కూడా కాపులకు ఐదు శాతం రాష్ట్రంలో వర్తింప చేస్తానని చెప్పినా చంద్రబాబుకు కాపు , బలిజలు మద్దతు ఉంటుంది. గతంలో కాపులకు సంక్షేమం పేరిట 1000 కోట్లు నిధులు విడుదల చేస్తాను కాపు భవన్లో ఏర్పాటు చేశాను అని చెప్పి,కాపు, బలిజల్ని మోసం,దగా చేసినటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని, జగన్మోహన్ రెడ్డి నిరంకుశ, రాచరిక, నియంతృత్వ పరిపాలనను కాపు బలిజ సోదరులందరం తిప్పికొడతాం. కాపుల సత్తా ఏంటో వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి తెలియజేస్తాం. కోస్తాలో కాపులు, రాయలసీమలో బలిజల యొక్క మద్దతు టిడిపి బిజెపి జనసేన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకే ఉంటుందని మీడియా ముఖంగా పేర్కొంటున్నాను. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది టిడిపి బిజెపి జనసేన త్రిముఖ కూటమిదే .ధర్మమే అంతిమంగా విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మే । 07 । 2024



# వైసీపీని ఓడిద్దాం, దళిత బహుజన హక్కులను రక్షిద్దాం : దళిత బహుజన ఫ్రంట్

**కర్నూలు, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో గడిచిన 5 ఏళ్ల పాలనలో దళిత బహుజన కులాల రాజ్యాంగ హక్కులను కాలరాసిన వైసిపి పార్టీని ఓడించేందుకు దళిత బహుజనులు సన్నద్ధం కావాలని దళిత బహుజన్ ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు పిలుపునిచ్చారు. సోమవారం కర్నూలులో జరిగిన విలేకరుల సమావేశంలో మేళం భాగ్య రావు పాల్గొని ప్రసంగించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులకు చెందిన 27 పథకాలను రద్దుచేసి దళితులకు తీరని ద్రోహం చేశారని ఆయన విమర్శించారు. జగన్ పార్టీకి వ్యతిరేకంగా బహుజనులు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నవరత్నాలు అనేవి అసలు పథకాలు కానే కాదని అవి కేవలము పంపిణీ కార్యక్రమాలు మాత్రమేనని, దళితులకు గతంలో ఉన్న పథకాలను రద్దుచేసి జగన్ మోసం చేశాడని ఆయన వివరించారు. ప్రజా ఆరోగ్య హానికరమైన మత్తు పదార్థాలు మద్యము ప్రభుత్వాలు అమ్మకాలు చేయడము రాజ్యాంగ విరుద్ధమని మద్యం అమ్మకాలు జగన్ ప్రభుత్వం చేయటము ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీయటమే అవుతుందని ఆయన పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి దళిత బహుజన మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కడప రెడ్డన్న మాట్లాడుతూ దళితులకు మాల, మాదిగ, రెల్లి మూడు కార్పొరేషన్లు పెట్టి సున్నా బడ్జెట్ పెట్టారన్నారు. అందుకే సున్నా చుట్టి జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎలక్షన్లో ఓడిస్తామన్నారు. చిరువేళ్ళ సంధ్యారాణి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ఆశచూపి మోసపూరితమైన కుట్రలు పన్నుతున్న వై.ఎస్ జగన్ మోసాలకు తాము బలికాబోమన్నారు. బహుజనులు అందరూ ఈ సారి తిరగబడి ఎలక్షన్లలో తమ సత్తా చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో మధు, ఎనుముల రాజకుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.




# గిరి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ యువజన నాయకులు టిడిపిలో చేరిక





**దేవనకొండ, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష గౌడ్ దేవనకొండ మండలంలో పర్యటించిన సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని గిరి మల్లేశ గౌడ్ కి పూలమాలలు మరియు శాలువలు వేసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా.. గిరి మల్లేష్ గౌడ్ యువజన నాయకులను మరియు యూత్ ను పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని యూత్ కి వివరించారు. యూత్ కి ఉపాధి అవకాశాలు కల్పించాలంటే అది టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెగా డీఎస్సీ పై మొదటి సంతకం ఉంటుందని తెలియజేశారు. మరి సూపర్ సిక్స్ పథకాలు మరియు 25 పథకాల గురించి తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ కి మరియు ఎంపీ అభ్యర్థి అయినటువంటి నాగరాజు కి ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. రెండు ఓట్లు ఎమ్మెల్యేకి మరియు ఎంపీ కి కచ్చితంగా సైకిల్ గుర్తుకు 13వ తేదీ ఓటు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, టిడిపినాయకులు, కార్యకర్తలు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆలూరులో వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు







**ఆలూరు, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం టీడీపీ ఆలూరు నియోజకవర్గ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో..సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో పర్యటించారు. అందులో భాగంగా గ్రామంలోని నరకట్ల కేశవ రెడ్డి అలాగే కురువ సామాజిక వర్గానికి చెందిన కరిబసప్ప, బసవరాజు, ఎద్దార్ రమేష్, కె.రుద్రప్ప, ఎల్.రుద్రప్ప, కరిబసప్ప మొ..దాదాపు 150 కుటుంబాలకు చెందిన ముఖ్యనాయకులు వైసీపీ నుండి టీడీపీలోకి చేరడం జరిగిందిసార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దాదాపు 150 కుటుంబాలు టీడీపీలో చెరడం జరిగింది. వారందరికీ వీరభద్ర గౌడ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం తర్వాత ఇంటింటా ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడం జరిగింది ప్రచారంలో జనం మెచ్చిన యువనేతకి జనం నీరజనం పలికారు. హాలో ఏపీ... బాయ్ బాయ్ వైసిపి.. అంటూ ఉత్సాహంగా ప్రసంగించారు. యువతకు మంచి జరగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని తెలిపారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే అది టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు గ్రామలలో ప్రజల సమస్యలు అడిగి తెలుకున్నారు, ఆలూరు నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రభుత్వం వచ్చిన వెంటనే, తమ సమస్యలను తీరుస్తామని అని తెలిపారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి, వేయిం అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. మాట్లాడుతూ..బాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదం ప్రతి ఇంటికి తిరుగుతు టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించును మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే ఈకార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గంలో తాలూకా స్థాయిలో అలాగే గ్రామ టిడిపి నాయకులతో పాటు కార్యకర్తలు అలాగే నందమూరి, నారా, బివిజి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అమిత్ షా మార్ఫింగ్ వీడియో

**హైదరాబాద్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్‌పై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. ఫేక్ వీడియోకు సంబంధించి సోషల్ మీడియాలో సర్కులేషన్‌పై అందిన ఫిర్యాదు నేపథ్యంలో మొత్తం 27 కేసులు నమోదు చేసినట్లు తెలపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసామని... వారు కండిషన్ బెయిల్‌పై బయటకు వచ్చినట్లు చెప్పారు. వాళ్ళ దగ్గర నుంచి సెల్ ఫోన్స్, లాప్‌టాప్స్ సీజ్ చేశామన్నారు. ట్విట్టర్‌కు లెటర్ పెట్టి వివరాలు తెలుసుకున్నామని చెప్పారు. మొదట ఇక్కడ నుంచే స్టార్ట్ అయినట్లు వివరాలు వచ్చాయని.. దానిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. ఇదే కేసులో ఢిల్లీ పోలీసులు తమను కలిశారని.. ఇక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ అడిగారన్నారు. వారికి కావలసిన వివరాలు అందించామని వెల్లడించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతాం: ఫరూక్





**నంద్యాల, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని 18 వ వార్డు టిడిపి నాయకులు రాంపల్లె రామిరెడ్డి, రామయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. తదనంతరం అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఉపయోగాల గురించి ప్రజలకు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం కింద సంవత్సరానికి 1500, అలాగే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు నిరుద్యోగులకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి అందజేస్తామని ఆయన తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్నికల్లో విజయం సాధించి నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల టీడీపీ పట్టణ అధ్యక్షులు మునియర్, టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో నీట్ పేపర్ తారుమారు

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అభ్యర్థులు
- న్యాయం చేయాలని బాధితుల డిమాండ్

**ఆసిఫాబాద్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

ఆసిఫాబాద్ మోడల్ స్కూల్‌లో ఆదివారం నీట్ యూజీ పరీక్ష పేపర్ మార్పుపై అధికారులు స్పందించారు. సోమవారం ఆర్డీవో లోకేశ్వర్ విచారణ చేపట్టారు. ఆసిఫాబాద్ పరీక్ష కేంద్రం కో ఆర్డినేటర్‌ను ఆర్డీవో ప్రశ్నించారు. కాగా, వైద్య విద్యలో ప్రవేశాల కోసం ఏటా నిర్వహించే నీట్ యూజీ పరీక్ష విజయవంతంగా ముగిసింది. అయితే దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఎన్టీఏ అందించిన పేపర్ ఒకటైతే.. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఇచ్చిన ఎగ్జామ్ పేపర్ మాత్రం మరొకటి. జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మోడల్ స్కూల్‌లో ఆదివారం నీట్ యూజీ పరీక్ష జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన పేపర్ తారుమారయింది. అభ్యర్థులకు ఒక సెట్‌కు బదులు మరో సెట్ నుంచి ప్రశ్నపత్రాలు ఇచ్చారు. పరీక్ష రాసిన తర్వాత విద్యార్థులు గుర్తించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే ప్రశ్నపత్రం మారడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా, సమాచార లోపంలో ప్రశ్నపత్రం మారిందని పరీక్ష నిర్వహించిన సిటీ కోఆర్డినేటర్ తెలిపారు. ఎస్‌బీఐ నుంచి తీసుకురావాల్సిన పేపర్‌కు బదులు కెనరా బ్యాంకు నుంచి తీసుకొచ్చిన పేపర్‌ను విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు. అయితే విద్యార్థులు మాత్రం తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# వరంగల్‌కు ఎయిర్‌పోర్టు ఇవ్వకుండా మోసం

- బిజెపి పదేళ్ల పాలనలో ఒరిగిందేమీ లేదు
- వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- బిఆర్ఎస్ అభ్యర్థి సుధాకర్ రావు

**వరంగల్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

వరంగల్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. తాను స్థానికుడినని, తన బర్త్ సర్టిఫికేట్ తనకు ఇక్కడే దొరుకుతుందని, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు స్థానిక సర్టిఫికెట్ ఇక్కడ దొరకదన్నారు. తనపై భూకబ్జా ఆరోపణ లేవని, అలాంటివి భవిష్యత్‌లో కూడా చేయని స్పష్టం చేశారు. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు ఇవ్వకుండా బీజేపీ మోసం చేసిందన్నారు. ఎయిర్‌పోర్టు వస్తే వరంగల్ ముఖచిత్రమే మారిపోతుందని చెప్పారు. అజంజాహి మిల్లును కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేసిందని విమర్శించారు. వరంగల్‌లో అనేక సహజ వనరులు ఉన్నా.. ఎగుమతి కావట్లేవని చెప్పారు. సింగరేణి బొగ్గుకు అధిక ధర రావడం లేదని, ఇక్కడ పండే వరి, మిర్చి పంటలకు ధర రాక రైతులు నష్టంపోతున్నారని తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఫిర్యాదులపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం

- **చర్యలు తీసుకోవడంలో సిఇవో మీనా వెనుకంజ: బోండా**

**విజయవాడ, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

వైకాపా అరాచకాలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించినట్లుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం స్పందించట్లేదని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు సీఈవో ముకేశ్‌కుమార్ మీనా ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్న చొరవ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేకపోవడం వెనుక మర్మం ఏమిటో తెలియాలన్నారు. 'వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టింగ్ వేయించాడని విజయవాడ నార్త్ ఏసీపీ ప్రసాద్, నున్న సీఐ దుర్గాప్రసాద్‌లు వైకాపా తొత్తులుగా పనిచేస్తున్నారు. తను చెప్పినట్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయలేదని ఎస్టీ సర్వేయర్‌పై వైకాపా కార్పొరేటర్ గణేశ్ భర్త దాడి చేయించాడు. ఈ ఘటనలో వైకాపా నేతల మీద నామమాత్రపు కేసులు పెట్టి, బాధితులపైనా ఎదురు కేసులు నమోదు చేశారు. గతంలో సదరు అధికారులపై ముకేశ్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆయన ఎందుకు భయపడుతున్నారో సమాధానం చెప్పాలి. అధికార పార్టీ పట్ల అంత మెతక వైఖరి దేనికో బహిర్గతం చేయాలి'అని బొండా ఉమా డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తోందని విమర్శించారు. ఇద్దరు అధికారుల బాగోతంపై కేంద్ర ఎన్నికల సంఘానికి, కొత్త డీజీపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## నేడు మూడోదశ పోలింగ్

- **అహ్మదాబాద్‌లో ఓటేయనున్న ప్రధాని మోడీ**

**అహ్మదాబాద్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రధాని నరేంద్ర మోదీ... తన ఓటు హక్కును మంగళవారం వినియోగించు కోనున్నారు. అహ్మదాబాద్‌లోని నిషాన్ ఉన్నత పాఠశాలలో ఆయన తన ఓటు వేయనున్నారు. దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్ మంగలవారం జరగనుంది. అందులోభాగంగా గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. మరోవైపు అహ్మదాబాద్ నగరంలోని ఆరు పాఠశాలలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పాఠశాలలకు శెలవులు ప్రకటించి.. డాగ్ స్క్వాడ్‌తో అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో ఇవి నకిలీవని తెలిసింది. అయినా రేపు ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్ నగరానికి వస్తుండడంతో.. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇంకోవైపు గాంధీనగర్ నుంచి కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా బరిలో దిగారు. ఆయన సైతం రేపు.. తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మూడో దశలో మొత్తం 12 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని మొత్తం 95 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,351 మంది అభ్యర్థులు బరిలో దిగారు. నరేంద్ర మోదీ.. వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఆ క్రమంలో మే 13న వారణాసిలో ప్రధాని.. తన నామినేషన్ వేయనున్నారు. అనంతరం వారణాసిలోని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత వారణాసిలో రోడ్ షోలో ప్రధాని పాల్గొనున్నారు.

## ఎమ్మెల్యే కారు ఢీకొని వ్యక్తి మృతి

**హైదరాబాద్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

రంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారును ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో ప్రచారం ముగించుకొని వెళ్తుండగా ఎమ్మెల్యే కారును ఓ బైక్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రుడిని కల్వకుర్తిలోని హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఒడిషాలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు

- **అధికారంలోకి రాగానే హామీలు నెరవేరుస్తా**
- **ఒడిషా ప్రచారంలో ప్రధాని మోడీ**

**భువనేశ్వర్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

ఒడిశాలో రెండు యాగాలు జరుగుతున్నాయని.. ఒకటి దేశంలో మరోసారి ఎన్డీఏ సర్కార్ ఏర్పాటు చేయడానికి, మరోటి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని డబల్ ఇంజిన్ సర్కార్ కోసమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మోదీ సోమవారం బర్హంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఒడిశాలో బీజేపీ డబల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ రాబోతోందని మీ ఉత్సాహం తెలియజేస్తోంది. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం అందించడానికి నేను ఒడిశా వచ్చాను. అధికారంలోకి రాగానే మేం ఇచ్చిన హమీలన్నీ పూర్తిగా నెరవేరుస్తాం. ఇది మోదీ హామీ. ఇక్కడ అధికారంలో ఉన్న బిజు జనతా దళ్ ప్రభుత్వ గడువు జూన్ 4తో ముగుస్తుంది. జూన్ 10న భువనేశ్వర్‌లో బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. ఇవాళే మీ అందరినీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నా' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా మోదీ అధికార బీజేడీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలపై మండిపడ్డారు. సీఎం నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ సర్కార్ ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని.. పేదల సంఖ్య రాష్ట్రంలో విపరీతంగా పెరిగిందని.. అందుకు బీజేడీ, కాంగ్రెస్ పార్టీలు బాధ్యులని అన్నారు. రాష్ట్రంలో 50 ఏళ్లు కాంగ్రెస్, 25 ఏళ్లు బీజేడీ పాలించాయని.. పేదల సంఖ్య పెరగడంపై ఆయా పార్టీలు ఏం సమాధానం చెబుతాయని ప్రశ్నించారు. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలని మోదీ కోరారు. ఒడిశాలో మే 13న ఒకేసారి అసెంబ్లీతో పాటు సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.


# ప్రచారం ఉధృతం చేసిన జగన్



- **సుడిగాలి ప్రచారంతో దూకుడు**
- **రానున్న ఎన్నికలు ఐదేళ్ల భవిష్యత్‌కు నిదర్శనం**
- **బాబు పేరు చెబితే ఒక్క మంచిపని గుర్తుకు రాదు**
- **బాపట్ల జిల్లాలో రోడ్‌షోలో జగన్**

**బాపట్ల, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని రేపల్లెలో సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. త్వరలో జరుగబోయే ఎన్నికలు ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కావని.. ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్‌ను నిర్ణయించబోయేవన్నారు. జగన్‌కు ఓటేస్తేనే ప్రస్తుత పథకాలు కొనసాగుతాయని.. బాబుకు ఓటువేస్తే ముగింపేనన్నారు. బాబును నమ్మడమంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమేనన్నారు. సాధ్యం కాని హామీలను గుప్పించి మోసం చేస్తున్నారని.. అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజల దీవెనతో 59 నెలల పాలనలో గతంలో ఎన్నడూ చూడని మార్పులు తెచ్చామన్నారు. రూ.2.70లక్షల కోట్లు బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. 2.31లక్షల కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని 99శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం వైసీపీదేనన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచి పని కూడా పేదవారికి గుర్తుకు రాదన్నారు. మళ్లీ బాబు అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 2014 టీడీపీ మేనిఫెస్టోను చదివి వినిపించారు. హామీల్లో ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించిన జగన్.. పొరపాటున మళ్లీ ఆయనకు ఓటేస్తే అప్పటి పరిస్థితులు వస్తాయని.. ప్రజలంతా ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. పద్నాలుగేళ్లు సీఎంగా పని చేసిన చంద్రబాబు నాయుడి పేరు చెబితే ఒక్క పథకం, చేసిన మంచి గుర్తుకు రాదని.. 58 నెలల పాలనలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులెన్నో తీసుకొచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం రేపల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచార భేరీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రేపల్లె సిద్ధమేనా? మండుటెండను లెక్క చేయకుండా వచ్చిన మీ అభిమానానికి కృతజ్ఞతలు. మీ అందరి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు, ఆత్మీయతల మధ్య మీ బిడ్డ ఇక్కడకు వచ్చిన ప్రతి అక్కకూ, ప్రతి చె÷-లలెమ్మకి, ప్రతి అవ్వకు, నా ప్రతి తాతకు, నా ప్రతి సోదరుడికి, నా ప్రతి స్నేహితునికీ ..మీ అందరి ఆప్యాయతలకు, ప్రేమానురాగాలకు, మీ అందరి ఆత్మీయతలకు మీ జగన్ రెండు చేతులు జోడించి , హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరో వారం రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు. చంద్రబాబును నమ్మడం అంటే.. మళ్లీ మోసపోటం. చంద్రముఖిని నిద్ర లేపడమే. చంద్రబాబును మళ్లీ నమ్మడం అంటే.. కొండ చిలువ నోట్లో తలకాయ పెట్టడం. ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యం కాని ఆయన మేనిఫెస్టోలకు ఇదే అర్థం. ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకోండి.దేవుడి దయతో మీ అందరి చల్లని దీవెనలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకువచ్చాడు. గతంలో ఎప్పుడూ జరగని విప్లవాలను మీ బిడ్డ తీసుకురాగలిగాడు. ఆలోచన చేయండి. గతంలో ఎప్పుడూ జరగని విధంగా రూ.2లక్షల 70 వేల కోట్ల రూపాయిలు బటన్ నొక్కడం...నేరుగా నా అక్కచెల్లమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ అయ్యాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు.. నేరుగా వారి ఖాతాల్లోకే డబ్బులు వెళ్లిపోయాయి. మీ బిడ్డ పాలన కంటే ముందు ఈ మాదిరిగా బటన్లునొక్కడం అన్నది, ఈ మాదిరిగా డబ్బులు నేరుగా నా అక్కచె÷-లలెమ్మల ఖాతాల్లోకి ఇన్ని పథకాల ద్వారా వారి చేతికే రావడం అన్నది గతంలో ఇంతకు ముందు ఎప్పుడైనా చూశారా? అని అన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా.. 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం ఇది. మీ బిడ్డ పాలనలోనే ఈ మార్పు అంతా. ఇప్పుడు నేను గడగడా కొన్ని పథకాల పేర్లు మచ్చుకు చెబుతాను. ఈ పథకాలన్నీ గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ పథకాలన్నీ మీకు అందాయా అని మీరే ఆలోచించండి. గవర్నమెంట్ బడి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, బైలింగువల్ టెక్ట్స్ బుక్స్, బడులు తెరిచేసరికే విద్యాకానుక, బడుల్లో గోరుముద్ద, పిల్లల చదువులకు ఆ తల్లులను ప్రోత్సహిస్తూ ఓ అమ్మ ఒడి.. గతంలో ఉన్నాయా? గతంలో జరిగిందా?. పూర్తి ఫీజులతో...ఏ అక్కా...ఏ చె÷-లలెమ్మా తన పిల్లల చదువుల కోసం అప్పులపాలు అవ్వకూడదని, పూర్తి ఫీజులతో ఒక జగనన్న విద్యాదీవెన, ఓ జగనన్న వసతి దీవెన.. చదువుల కోసం తెచ్చిన ఈ పథకాలు గతంలో ఎప్పుడైనా చూసారా?.. అని అన్నారు. ఒక ఆసరా, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, నా అక్కచె÷-లలెమ్మల పేరిట ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు వారిపేరిట రిజిస్ట్రేషన్ చేయించే కార్యక్రమంతో పాటు అందులో 22 లక్షల ఇళ్లు కడుతున్న కార్యక్రమం కూడా చేపట్టాం. అక్కచె÷-లలెమ్మల స్వాలంబన, సాధికారత కోసం ఇంతగా పట్టించుకున్న ప్రభుత్వం గతంలో ఎక్కడైనా ఉందా? అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ కానుక. ఇంటి వద్దకే పౌర సేవలు, పథకాలు.. ఇవన్నీ ఇంటికే వచ్చే పాలనగానీ, పథకాలుగానీ గతంలో ఎప్పుడైనా చూశారా?. రైతన్నలకు పెట్టుబడికి సహాయంగా ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విధంగా రైతుభరోసా, రైతన్నలకు ఓ ఉచిత పంటలబీమా, సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూటే 9 గం.ల ఉచిత విద్యుత్, ఒక ఆర్బీకే వ్యవస్థ...ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని అడుగుతున్నాను. స్వయం ఉపాధికి అండగా తోడుగా ఉంటూ సొంత ఆటోలు, టాక్సీలు నడుపుతున్న డ్రైవరన్నలకు ఓ వాహన మిత్ర, నేతన్నలకో నేతన్న నేస్తం, మత్స్యకారులకు ఓ మత్స్యకార భరోసాతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లకు, పక్కనే తోపుడు బళ్లలో ఉన్నవాళ్లకు, ఇడ్లీ కొట్టు పెట్టుకున్న వాళ్లకు, శ్రమజీవులకు తోడుగా ఉంటూ ఓ చేదోడు, ఓ తోడు అనే పథకం అందిస్తున్నాం. లాయర్లకు ఒక లా నేస్తం. ఇలా స్వయం ఉపాధి రంగంలో ఇంత మందికి తోడుగా ఉంటున్న పరిస్థితి గతంలో ఎప్పుడైనా జరిగాయా?పేదవాడు ఆరోగ్యం కోసం అప్పులు పాలవ్వకూడదని... పేదవాడు వైద్యం కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదు. ఏకంగా ఆరోగ్యశ్రీని విస్తరించాం. రూ.25 లక్షల దాకా ఉచితంగా వైద్యం. పేదవాడికి ఆరోగ్య ఆసరా. గ్రామంలోనే విలేజ్ క్లినిక్. గ్రామంలోనే ఫ్యామిలీ డాక్టర్. ఇంటికే ఆరోగ్య సురక్ష. ఇన్ని విప్లవాత్మక మార్పులు పేదవాడి ఆరోగ్యం కోసం ఏ ప్రభుత్వమైనా ఎప్పుడైనా చేసిందా అని అడుగుతున్నానని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులు. గ్రామంలో అడుగు పెడుతూనే ఒక గ్రామ సచివాలయం కనిపిస్తుంది. ఏకంగా 600 రకాల సేవలు అదే గ్రామంలో అక్కడి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. 60-70 ఇళ్లకు ఒక వలంటీర్ వ్యవస్థ. పథకాలు నేరుగా ఇంటికి వచ్చే కార్యక్రమం. పెన్షన్లు నేరుగా ఇంటికొచ్చే కార్యక్రమం. పౌరసేవలు నేరుగా ఇంటికొచ్చే కార్యక్రమాలు. రేషన్ బియ్యం నేరుగా ఇంటి వద్దకు వచ్చే కార్యక్రమాలు. గతంలో ఎప్పుడైనా జరిగిందా ? అని అడుగుతున్నాను. గ్రామంలోకి అడుగుపెడుతూనే ఒక సచివాలయ వ్యవస్థ. ఆ సచివాలయ వ్యవస్థ నుంచి నాలుగు అడుగులు ముందుకు వేస్తే రైతన్నను చేయి పట్టుకు నడిపిస్తూ ఓ ఆర్బీకే. మరో నాలుగు అడుగులు ముందుకు వేస్తే ప్రతి పేదవాడికీ వైద్యంపరంగా అండగా ఉంటూ విలేజ్ క్లినిక్. ఇంకో నాలుగు అడుగులు ముందుకు వేస్తే అదే గ్రామంలో నాడు-నేడు ద్వారా బాగుపడ్డ ఇంగ్లీష్ మీడియం బడి. గ్రామానిక్వె÷బైర్ గ్రిడ్, గ్రామంలోనే డిజిటల్ లైబ్రరరీ. ఇవన్నీ కాక గ్రామంలోనే నా అక్కచె÷-లలెమ్మల రక్షణ కోసం ఓ మహిళా పోలీస్. అక్కచె÷-లలెమ్మల ఫోన్‌లో దిశ యాప్. ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని అడుగుతున్నాను. మరో పక్క 14 ఏళ్లు సీఎంగా చేసానంటాడు చంద్రబాబు. 3 సార్లు సీఎం అంటాడు. చంద్రబాబు పేరు చెబితే ఏ ఆయన చేసిన మంచి ఒక్కటైనా గుర్తుకు వస్తుందా అని నా అవ్వాతాతలను, అక్కాచె÷-లలెమ్మలను అడుగుతున్నాను. చంద్రబాబు పేరు చెబితే ఏ పేదకైనా ఆయన చేసిన ఒక్కటంటే ఒక్క స్కీమ్ అయినా గుర్తుకు వస్తుందా అని అడుగుతున్నాను. మరి ఇలాంటి చంద్రబాబు అధికారంలోకి వచ్చేదాకా అబద్ధాలు మోసాలు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు చంద్రముఖి. ఆయన మాయలు, ఆయన మోసాలు ఎలా ఉంటాయో...ఒక్కసారి మీ అందరికీ చూపిస్తాను. మన రాష్ట్రం ఒక పంట పొలం అనుకుంటే.. ఆ పొలాన్ని సాగు చేసే బాధ్యతను జగన్ అనే ఒక రైతుకి ఇచ్చారనుకోండి. ఆ జగన్ అనే మీ బిడ్డ.. మీ అన్న ఈ ఐదేళ్లలో రాష్ట్రమనేఫీ పొలంలో గడగడా చెప్పిన స్కీమ్‌లు, చేసిన మార్పులు, విప్లవాత్మకమార్పులు.. వీటినే విత్తనాలుగా ఇంటింటా అభివృద్ధి, సంక్షేమం, మంచి భవిష్యత్తు అనే మొక్కల్ని నాటాడు మీ బిడ్డ. ఇవాళ్టికి ఐదు సంవత్సరాలు అయ్యింది. ప్రతీ గ్రామం, పట్టణం, సామాజిక వర్గంలో నాటిన మొక్కలు ఐదేళ్లుగా పెరుగుతూ వచ్చాయి. మరో పదిహేనేళ్లలో ఇవి వృక్షాలు అవుతాయి. పిల్లలు క్వాలిటీ చదువులతో బయటకు వస్తారు. బతుకులు, తలరాతలు మారుతాయి. పేదరికం మటుమాయమైపోతుంది. ఈ బిడ్డ ప్రతీ ఆలోచన పేదవాడి బతుకు ఎలా మార్చాలనే. మరో వంక చంద్రబాబుని చూస్తే 14 ఏళ్లు పని చేసిన ఈ పెద్దమనిషి పేరు చెబితే.. తాను ఫలానా మంచి చేశాను, స్కీమ్ ఇచ్చానని చెప్పుకోలేని స్థితి. ఆయన మోసాలు గమనించాలి. చంద్రబాబు అధికారం వస్తే మాయలు, మోసాలు ఎలా ఉంటాయో 2014లో ఇచ్చిన ఈ పాంప్‌లెంట్ చూస్తే అర్థమవుతుంది. ఇది గుర్తుందా? (2014 టీడీపీ మేనిఫెస్టో చూపిస్తూ).. 2014లో ఇదే పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు ఇదే ముగ్గురితో కలిసి కూటమిగా ఏర్పడి ఈ పాంప్లెట్ మీద చంద్రబాబు నాయుడు గారు స్వయంగా సంతకం పెట్టి.. ప్రధాన హామీల పేరుతో సంతకం పెట్టిన ఈ పాంప్లెట్‌ను మీ ప్రతి ఇంటికీ పంపించాడు. మరి ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఇందులో చెప్పినవి ఒక్కటంటే ఒక్కటైనా జరిగిందా అన్నది నేను మిమ్మల్ని అడుగుతాను మీరే సమాధానం చెప్పండని అన్నారు. రైతు రుణమాఫీపై మొదటి సంతకం చేస్తానన్నాడు. మరి రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ జరిగిందా? రెండో ముఖ్యమైన హామీ.. పొదుపు సంఘాల రుణాలన్నీ రద్దు చేస్తానన్నాడు. అక్కాచె÷-లలెమ్మల పొదుపు సంఘాల రుణాలన్నీ రద్దు చేస్తానన్నాడు, ఏకంగా రూ.14,205 కోట్లు పొదుపు సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు. ఇందులో ఒక్క రూపాయైనా మాఫీ చేశాడా?.మూడో ముఖ్యమైన హామీ.. అక్కా మూడో ముఖ్యమైన హామీ.. ఆడ బిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు మీ బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నాడు. నేను అడుగుతున్నాను.. రూ.25 వేల కథ దేవుడెరుగు ఒక్కరి ఖాతాలో అయినా కనీసం ఒక్క రూపాయి అయినా డిపాజిట్ వేశాడా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. ముఖ్యమైన హామీల్లోనాలుగోది.. ఇంటింటికీ ఉద్యోగం. ఉద్యోగం ఇవ్వకపోతే రూ.2 వేలు నిరుద్యోగ భృతి ప్రతి నెలా అన్నాడు. ఐదేళ్లు అంటే 60 నెలలు, నెలకు రెండు వేలు చొప్పున ప్రతి ఇంటికీ రూ.1,20,000 ఇచ్చాడా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. ఐదో హామీ.. అర్హులందరికీ 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇల్లు అన్నారు. ఇన్ని వేల మంది ఇక్కడున్నారు కదా. చంద్రబాబు హయాంలో చంద్రబాబు మీలో ఏ ఒక్కరికైనా కూడా ఒక్క సెంటు స్థలమైనా ఇచ్చారా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. రూ.10,000 కోట్లతో బీసీ సబ్‌ఎ÷-లాన్, చేనేత పవర్ లూమ్స్ రుణాల మాఫీ అన్నాడు.. అయ్యిందా?. విమెన్ ప్రొటెక్షన్ ఫోర్సు ఏర్పాటు చేస్తామన్నాడు.. చేశాడా?. సింగపూరుకు మించి అభివృద్ధి చేస్తామన్నాడు.. చేశాడా? ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ నిర్మిస్తామన్నాడు జరిగిందా? మన రేపల్లెలో ఏమైనా కనిపిస్తోందా? మరి ఆలోచన చేయమని అడుగుతున్నా. కనీసం ఒక్కటంటే ఒక్కటైనా అయిందా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. నేను అడుగుతున్నా పోనీ ప్రత్యేక హోదా అయినా ఇచ్చాడా? దాన్నీ అమ్మేశాడు. మరి నేను అడుగుతున్నా. ఇప్పుడు మళ్లీ ఇదే ముగ్గురూ కూటమిగా ఏర్పడ్డారు. ఇదే చంద్రబాబు సూపర్ సిక్స్ అంట నమ్ముతారా?, సూపర్ సెవెన్ అంట నమ్ముతారా? ఇంటింటికీ కేజీ బంగారం ఇస్తారంట నమ్ముతారా? ఇంటింటికీ బెంజికారు కొనిస్తారట నమ్ముతారా? ఆలోచన చేయమని మీ అందరినీ కోరుతున్నాను. ఇలాంటి మోసగాళ్లతో, వ్యక్తులతో మనం యుద్ధం చేస్తున్నాం. మళ్లీ వలంటీర్లు ఇంటికే రావాలన్నా.. పేదవాడి భవిష్యత్ బాగుపడాలన్నా.. పథకాలన్నీ కొనసాగాలన్నా.. లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా.. మన పిల్లలు, వారి బడులు, వారి చదువులు ఇవన్నీ బాగుపడాలన్నా.. మన వ్యవసాయమూ, హాస్పిటల్ మెరుగుపడాలన్నా.. ఇవన్నీ జరగగాలంటే ఏం చేయాలి? ఫ్యాన్ గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలి. నొక్కితే 175 కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 ఎంపీ స్థానాలు తగ్గేందుకు వీలే లేదు.. సిద్ధమేనా?.ఇక్కడో అక్కడో ఎక్కడో మన గుర్తు తెలియని వాళ్లు ఎవరైనా ఉంటే మన గుర్తు ఫ్యాను. అన్నా మన గుర్తు ఫ్యాన్, తమ్ముడూ మన గుర్తు ఫ్యాన్, అక్కా మన గుర్తు ఫ్యాన్, పెద్దమ్మ మన గుర్తు ఫ్యాన్, అక్కడ అవ్వ మన గుర్తు ఫ్యాన్ మర్చిపోకూడదు, చె÷-లలెమ్మా మన గుర్తు ఫ్యాన్, అక్కడ చె÷-లలెమ్మలు మన గుర్తు ఫ్యాన్.. అన్నా తమ్ముడు మన గుర్తు ఫ్యాన్. మంచి చేసిన ఈ ఫ్యాను ఇంట్లోనే ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ సింకులోనే ఉండాలి.మీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈవూరు గణేష్, ఎంపీ అభ్యర్థిగా నందిగాం సురేష్‌లపైపై మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు వారిపై ఉంచవలసిందిగా సవినయంగా కోరుతున్నాను అని చెబుతూ సీఎం జగన్ తన ప్రసంగం ముగించారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మే । 07 । 2024


# జార్ఖండ్‌లో కట్టలుకట్టలుగా నోట్లు

- **మంత్రి అనుచరుడి ఇంట్లో 25కోట్లు పట్టివేత**

**రాంచి, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

ఝార్ఖండ్‌లో ఓ మంత్రి సహాయకుడి ఇంట్లో కుప్పలు కుప్పలుగా నోట్ల కట్టలు కనిపించాయి. రాజధాని రాంచీలో పలు చోట్ల ఈడీ సోదాలు నిర్వహించి ఈ నగదుని జప్తు చేసింది. మనీలాండరింగ్ కేసులో ఈ సోదాలు చేపట్టారు ఈడీ అధికారులు. మొత్తంగా రూ.25 కోట్ల నగదుని స్వాధీనం చేసుకున్నారు. ఝార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలమ్‌గిర్ ఆలమ్ సహాయకుల ఇళ్లలో పెద్ద ఎత్తున నగదు దాచి పెట్టారన్న అనుమానంతో రెయిడ్స్ చేసింది ఈడీ. గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన మాజీ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర రామ్‌కి ఈ మనీలాండరింగ్ కేసుతో సంబంధం ఉన్నట్టు గుర్తించారు. ఇప్పటికే వీరేంద్ర రామ్‌ని 2023 ఫిబ్రవరిలో ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ చేశారు. ఈ సోదాల్లో దొరికిన నగదు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మంత్రి వ్యక్తిగత సహాయకుడు సంజీవ్ లాల్ ఇంట్లో ఈ నోట్ల కట్టలు దొరికాయి. కాంగ్రెస్ నేత అయిన ఆలమ్‌గిర ఆలమ్ పకూర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు.యితే...ఈ సోదాలపై బీజేపీ విమర్శలు మొదలు పెట్టింది. ఝార్ఖండ్‌లో అవినీతి ఇంకా అంతమైపోలేదని, ఎన్నికల సమయంలో ఈ స్థాయిలో నగదు దొరకడమేంటని ప్రశ్నిస్తోంది. రాంచీలో ఒకేసారి 9 చోట్ల ఈ సోదాలు చేశారు ఈడీ అధికారులు. ఈ మనీలాండరింగ్ కేసుతో సంబంధం ఉన్న ఇంజనీర్ ఇళ్లలో రెయిడ్స్ నిర్వహిస్తున్నారు. 'ఝార్ఖండ్‌లో అవినీతి ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్నికల కోసం భారీగా ఖర్చు చేసేందుకే ఈ డబ్బులన్నీ ఇలా దాచి పెట్టుంటారు. ఎన్నికల సంఘం కచ్చితంగా వీళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి'

## తెలుగుదేశం పార్టీ హయాంలోనే పెద్ద కొట్టాల అభివృద్ధి చెందింది: ఫరూక్





**నంద్యాల, మే 06 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో కొప్పుల శివ నాగిరెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా గళం కార్యక్రమంలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజన తర్వాత కట్టుబట్టలతో మనల్ని బయటకి గెంటేశారని కుర్చీ ఎక్కడుందో ,టేబుల్ ఎక్కడుందో, వెతుక్కోవడానికి ఆరు నెలలు పట్టింది పట్టిందని చంద్రబాబు నాయుడు అనుభవంతో పరిస్థితులను చక్కదిద్దారని అమరావతి నిర్మాణం ప్రారంభించారు అని పోలవరం జట్పీ స్పీడ్ తో 72 శాతం పూర్తి చేశారని ఆయన అన్నారు . ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అన్ని జిల్లాలను అభివృద్ధి చేశాం చేశామన్నారు. విశాఖపట్నంను ఐటి హబ్ గా, రాయలసీమను ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్ హబ్ గా, గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఇలా ప్రతి జిల్లాకు ఒక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేశామని ఆయన అన్నారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని కియా, ఫ్యాక్స్ కాన్, ఐసిఎల్, హెచ్ సి ఎల్, అశోక్ లేలాండ్ లాంటి ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చింది మన బ్రాండ్ సిబిఎన్ అని ఆయన అన్నారు. ఆయన ప్రతిరోజు మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని... మీ పిల్లలకు ఉద్యోగాలు వస్తే మీ కుటుంబ పరిస్థితులు మారతాయని బలంగా నమ్ముతున్నారన్నాడు. నంద్యాల విషయానికొస్తే నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవి ఎటువంటి అభివృద్ధి చేయలేదని తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుంటూ శిలాఫలకాలు కట్టుకుంటూ ఓపెన్ చేసుకుంటున్నాడని విమర్శించాడు. పెద్ద కొట్టాలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ నేనని అప్పుడు వేసిన రోడ్లు ఇంతవరకు ఉన్నాయని ఆయన అన్నాడు. మీరందరూ కలిసి మళ్ళీ ఒకసారి నన్ను ఒకసారి ఆశీర్వదిస్తే కచ్చితంగా పెద్ద కొట్టాలా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మే 13న జరిగే ఎన్నికల్లో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిని, ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం

- **మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కారు**
- **ఎన్నికల ప్రచారంలో మండిపడ్డ కెటిఆర్**

**సిరిసిల్ల, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపెట్టి.. మోచేతికి బెల్లం పెట్టీ మోసపూరిత హామిలతో గెలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ఒక్కటి అమలు చేసి మొగుళ్లకు మహిళకు తాకులాట పెట్టిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? చెప్పాలరన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతి నగర్, గాంధీచౌక్, తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి.. కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. నేత కార్మికుల కోసం రూ.3వేలకోట్లు ఖర్చు చేసి కార్మికులను కాపాడుకున్నామన్నారు. ఐదేళ్లలో రూపాయి మందు పంచలేదని.. మీరు నాకు ఇచ్చిన దయ అన్నారు. రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్లనేనన్నారు. సిరిసిల్ల పట్టణం అతి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. అబద్దాలు చెపితే డిజిటల్ ప్రపంచలో ఒక్క నిమిషాల్లో దొరికిపోయారన్నారు.

## బిజెపి గురించి వ్యతిరేకంగా మాట్లాడితే కష్టమే

- **ఇడి.ఐటి రైడ్స్‌తో బెదరిస్తున్నారు**
- **మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘురామ**

**ఖమ్మం, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

బీజేపీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే ఈడీ, ఐటీ రైడ్స్ చేయిస్తున్నారంటూ బీజేపీపై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిజెపి తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ప్రసాద్ హైట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి హాజరయ్యారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రసాద్ హైట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. ఈ సందర్భంగా రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. నగరంలో ఉండేవారు చాలా చైతన్య వంతులన్నారు. బీజేపీ గురించి మాట్లాడితే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విరుచుకుపడ్డారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం అంటున్నారని.. 10 ఏళ్లు అధికారంలో ఉండి కొత్తగూడెం రైల్వే లైన్‌ను ఎందుకు వేయించలేదని ప్రశ్నించారు. రాముడిని కొలిచేది తామే అన్నట్లు రాముడిని రాజకీయాల్లోకి బీజేపీ లాగుతోందని మండిపడ్డారు. గతంలో గ్యాస్ ధర కేవలం రూ.500 ఉండేది, బీజేపీ వచ్చాక మాత్రం ఆ ధర అందలానికి ఎక్కిందన్నారు. బీఆర్ఎస్ సుమారు 3 వేల రోజులు అధికారంలో ఉందని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం 140 రోజులే అవుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో సుమారు అన్ని అయినట్లే అని చెప్పుకొచ్చారు. 10 ఏళ్లు పరిపాలన చేసి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ధరణి ద్వారా రాష్ట్రంలో ఉన్న చికాకులను కాంగ్రెస్ ప్రభుత్వం మీద పడేలా చేశారన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు శక్తివంతులైన నాయకులు ఉన్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ ఖమ్మం జిల్లాకు ఇంత శక్తివంతమైన నాయకులు లేరన్నారు. కాబట్టి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. 'నాకు ఒక్క అవకాశం ఇవ్వండి ఖమ్మం జిల్లాను వదలకుండా ఉంటాను' అని రామ సహాయం రఘురాంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రఘురాంరెడ్డి కోడలు దగ్గుబాటి ఆశ్రిత పాల్గొని ప్రసంగించారు. 'మా మామ గురించి మాట్లాడాలి అంటే ఇక్కడ రోజంతా ఉండాల్సి వస్తుంది. ఆయన జిల్లాకు సేవ చేయాలన్న సంకల్పంతో ఉన్నారు . ఆయన వారి కొడుకు మాట కంటే ఎక్కువగా నా మాటే వింటారు. ఆయనకు మద్దతుగా మా నాన్న రేపు ఖమ్మంలో పర్యటిస్తారు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపిస్తారని కోరుకుంటున్నాను' అని ఆశ్రిత పేర్కొన్నారు.

## నీట్ ఫలితాలు జూన్ 14న వెల్లడి

**హైదరాబాద్, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

నీట్ ఫలితాలు జూన్ 14న వెల్లడిస్తామని జాతీయ పరీక్ష సంస్థ ప్రకటించింది. ఈ నెలాఖరులోగా నీట్ 'కీ' విడుదలయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా 704 మెడికల్ కాలేజీల్లో 1,07,948 ఎంబీబీస్ సీట్లున్నాయి. ఒక్కో సీటుకు సగటున 21 మంది పోటీ పడుతున్నారు. ఈ ఏడాది కూడా అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ మంది నీట్‌కు హాజరయ్యారు. 13 లక్షల మంది అమ్మాయిలు, 10 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు. ఎంబీబీఎస్, ఆయుష్, బీడీఎస్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది పైచిలుకు విద్యార్థులు హాజరైనట్లు సమాచారం. ఈసారి ప్రశ్నపత్రం చాలా కఠినంగా ఉందని, ముఖ్యంగా ఫిజిక్స్‌లో కఠినమైన ప్రశ్నలు ఇచ్చినట్లు నీట్ నిపుణులు చెబుతున్నారు. మొత్తం 720 మార్కులకు ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని పేర్కొంటున్నారు. నీట్‌లో గత రెండుసార్లు కెమిస్ట్రీ ప్రశ్నలు చాలా కఠినంగా ఉండగా ఫిజిక్స్ తేలిగ్గా ఇచ్చారు. ఈసారి ఫిజిక్స్‌లో థియరీటికల్, ట్విస్ట్ చేసి ప్రశ్నలు ఎక్కువగా ఇచ్చారని, ఈ తరహా ప్రశ్నలను అర్థం చేసుకొని జవాబు ఇవ్వడానికి ఎక్కువ సమయం పడుతుందని విద్యార్థులు అంటున్నారు. కెమిస్ట్రీ ప్రశ్నలు తేలిగ్గా ఇచ్చారని చెబుతున్నారు. జువాలజీ నుంచి రెండు ప్రశ్నలు సిలబ్‌సలో లేనివి ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. ఇప్పటిదాకా బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల క్రమాన్ని బట్టి మొదటి ర్యాంకు ఇచ్చేవారు. ఈసారి ఆ పద్ధతి మార్చారు. బోటనీ, జువాలజీలో అందరూ సరైన జవాబులిచ్చి.. సమంగా మార్కులు సాధిస్తున్నారు. దాంతో కఠినంగా ఉండే ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా మొదటి ర్యాంకును నిర్ణయించనున్నారు. ఈ ఏడాది పూర్తి మార్కులు (720) సాధించడం సాధ్యం కాకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో రెండుసార్లు 710-720 మధ్య చాలామంది స్కోర్ చేశారని, ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో 8,490 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ఈ ఏడాది మరికొన్ని పెరిగి 9 వేలకు చేరే అవకాశం ఉంది. రాష్ట్రం నుంచి ఈ ఏడాది సుమారు 80 వేల మంది పరీక్ష రాసినట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని నిపుణులు చెబుతున్నారు. గత ఏడాది 450 మార్కుల వరకు ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీటు వచ్చింది. నీట్ రాసిన విద్యార్థుల సంఖ్య బట్టి తెలంగాణలో ఒక్కో సీటుకు సగటున 8 మంది పోటీపడుతున్నారు. ఎప్పుడూ రసాయనశాస్త్రం నుంచి కఠినమైన, తికమకపెట్టే ప్రశ్నలు అడిగేవారు. ఈసారి భౌతికశాస్త్రం నుంచి అటువంటి ప్రశ్నలు అడిగారు. గతంలో మాదిరిగా ఎక్కువ స్కోర్ చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. 700 మార్కులు పైగా తెచ్చుకోవడం ఈసారి అంత తేలిక కాదు. మన దగ్గర 80 వేల మంది హాజరైతే 20 వేల మందే చాలా గట్టిగా ప్రిపేర్ అయ్యేవారుంటారు. 440 మార్కులపైన తెచ్చుకోగలిగితే కన్వీనర్ కోటాలో సీటు వస్తుంది. గత ఏడాది నీట్ కటాఫ్ 137 మార్కులు ఉండగా.. ఈసారి అది 140-145 మధ్య ఉండే అవకాశం కనిపిస్తోంది.


## అవినాశ్ లాగా గొడ్డలి రాజకీయాలు రావు

- **వైఎస్ పేరును ఛార్జ్‌షీటులో చేర్పించింది తనయుడే**
- **జగన్ ప్రభుత్వ అవినీతిపై బిజెపికి ఎందుకింత ప్రేమ**
- **రాష్ట్రంలో ట్రయాంగిల్ లవ్‌స్టోరీ నడుస్తోంది**
- **మోడీ కోసం బాబు, జగన్ పోటీపడి నడుస్తున్నారు**
- **మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ షర్మిల విమర్శలు**



**కడప, మే6(పీపుల్స్ మోటివేషన్) :**

అవినాష్ మాదిరిగా అర్ధరాత్రి గొడ్డలి రాజకీయాలు తమకు తెలియదని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. జగన్ ను చూసుకునే తెలంగాణ నేత రాఘవరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రూ.వెయ్యి కోట్లు తీసుకున్నట్లు రుజువులు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 'ఒకసారి ఆలోచన చేయండి. ఇదే జగన్ మోహన్ రెడ్డి వివేకా హత్య తర్వాత సిబిఐ విచారణ అడిగారు. సీఎం అయ్యాక విచారణ వద్దు అన్నారు. అప్పుడొక మాట... ఇప్పుడొక మాట. వైఎస్ పేరును ఛార్జ్ షీట్ లో పెట్టించారు. పొన్నవోలుకి అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చారు. సొంత తండ్రి పేరు ఛార్జ్ షీట్ లో చేర్పించిన ఘనత జగన్ ది. నా భర్త అనిల్ పై అవినాష్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ల్యాండ్ క్రూజర్ లో వెళ్లి కలిశాడట. నా భర్తకు ఏ ఇంటికి వెళ్లాల్సిన అవసరం లేదు.' అని షర్మిల వ్యాఖ్యానించారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో పెట్టించిన వారికి ఏఏజీ పదవి ఇచ్చారని వైఎస్ షర్మిల ఆరోపించారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకా హత్య కేసుపై మాట్లాడుతూ జగన్ అధికారంలో లేనప్పుడు సీబీఐ విచారణ కావాలని అడిగారని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే ఎందుకు వద్దన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌ను చూసుకునే తెలంగాణ నేత రాఘవరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రూ.వెయ్యి కోట్లు తీసుకున్నట్లు రుజువులు ఉంటే బయటపెట్టాలన్నారు. ఇటీవల కడప ఎంపీ అవినాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల పైనా షర్మిల స్పందించారు. తన భర్త అనిల్ కుమార్ భాజపా నేతను ఎక్కడా కలవలేదు.. కలవరని చెప్పారు. అవినాష్ మాదిరి అర్ధరాత్రి గొడ్డలి రాజకీయాలు తమకు తెలియదని ఎద్దేవా చేశారు. 'కంటికి కనిపించని పొత్తును జగన్ కొనసాగిస్తున్నారు. క్రైస్తవులపై దాడి ఘటనలో కూడా వైకాపా స్పందించలేదు. అదానీ, అంబానీలకు ప్రభుత్వ ఆస్తులను సీఎం దోచిపెట్టారు. జగన్ భాజపా దత్తపుత్రుడని నిర్మలా సీతారామన్ చెప్పారు. మోదీ వారసుడిగానే ఆయన ఉన్నారు.. వైఎస్సార్ వారసుడిగా కాదు. వైకాపా ఇంత అవినీతిలో కూరుకుపోయినా భాజపా ఎందుకు చర్యలు తీసుకోలేదు?. జగన్ ఆ పార్టీకి దత్తపుత్రుడు, తొత్తు కాబట్టే చర్యలు తీసుకోలేదు' అని షర్మిల విమర్శించారు. తాను సీఎం జగన్ ను పని కావాలని అడిగినట్లు కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని షర్మిల మండిపడ్డారు. తాను రూ.వెయ్యి కోట్ల పని అడిగానని తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అలా మాట్లాడేవాళ్లు జగన్ పడేసే బిస్కెట్లకు ఆశ పడే వాళ్లే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ముందు ఇలా మాట్లాడుతున్నందుకు మీకు ఎంత అందుతున్నాయో చెప్పండి.? అంటూ నిలదీశారు. 'రూ.వెయ్యి కోట్లు ఏంటి రూ.10 వేల కోట్ల వర్క్ అడిగాను అని కూడా చెప్తారు. నేను ఒక్క పైసా సహాయం అడగలేదు. అలా అడిగానని నిరూపిస్తే రాజకీయాలు వదిలి వెళ్లిపోతా. వీళ్లు ఊసరవెళ్లులు. అవసరానికి వాడుకుంటారు. అవసరం తీరాక పుట్టుకనే అవమానిస్తారు. నా తల్లి విజయమ్మపై సైతం నిందలు వేశారు.' అంటూ వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఒక ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తుందని.. చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీని పట్టుకుని వేలాడుతున్నారని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ఒకరు పొత్తు.. ఒకరు తొత్తు. ఇద్దరూ రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెట్టారు. ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్ ను తాకట్టు పెట్టారు. రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరుస్తారని జగన్ కి ఓటేస్తే కుచ్చుటోపీ పెట్టారు. సొంత చిన్నాన్న వివేకా హత్య కేసు నిందితుడికి మళ్లీ పట్టం కట్టారు. వివేకా బిడ్డ ఈనాటికీ న్యాయం కోసం పోరాటం చేస్తోంది. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి హంతకుడిని కాపాడుతుంటే ఇక ప్రజల పరిస్థితి ఏంటి?. వైఎస్ఆర్ బిడ్డ ఇవాళ నిలబడింది వివేకా ఆఖరి కోరిక నెరవేర్చాలని. న్యాయం కోసం ప్రజా కోర్టులో తేల్చుకోవాలని పోటీ చేస్తున్నా. కడప ప్రజలు న్యాయంవైపు నిలబడాలని కోరుతున్నా. వైఎస్ఆర్ బిడ్డగా మాటిస్తున్నా. మీ ఇంట్లో బిడ్డను అవుతాను.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో లెఫ్ట్ నేతలు కూడా పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కుబేర సినిమా కోసం ధనుష్ సాహసం




**పది గంటల పాటు డంప్‌యార్డ్‌లో నటుడు**

ధనుష్, నాగార్జున అక్కినేని ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తోంది. ప్రస్తుతం ముంబయిలో శరవేగంగా షూటింగ్ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతోంది. అది చూసిన నెటిజన్లు ధనుష్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ముంబయిలోని అత్యంత పెద్ద డంప్‌యార్డ్‌లో షూటింగ్ చేయాలని చిత్రబృందం నిర్ణయించిందట. ఇక ఆ సన్నివేశాలు సహజంగా రావడం కోసం ధనుష్ 10 గంటల సేపు మాస్క్ కూడా లేకుండా డంప్‌యార్డ్‌లో నటించారని సినీవర్గాలు పోస్టులు పెట్టాయి. దీంతో సినిమాలపై ఆయనకున్న నిబద్ధతను నెటిజన్లు కొనియాడుతున్నారు. ఇందులో ధనుష్ డీగ్లామరైజ్ పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. నాగార్జున ఫస్ట్‌లుక్ రిలీజ్‌చేయగా మంచి స్పందన వచ్చింది. సున్నితమైన అంశాలతో, మనసుల్ని హత్తుకునేలా కథలు చెప్పడం శేఖర్ కమ్ముల శైలి. 'కుబేర'తో తనదైన శైలిలో ఫిలాసఫీ చెప్పబోతున్నారు.. వాణిజ్య హంగుల్ని మేళవించి ఆయన తన మార్క్ కథ, కథనాల్ని తెరపై ఆవిష్కరించనున్నారు. దీంతో ఈ సినిమాలో ధనుష్, నాగార్జునల పాత్రలు ఎలా ఉండనున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. కొత్త కాన్సెప్ట్‌తో రానున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయిక. ఇటీవల ఈ చిత్రంపై ఆమె మాట్లాడుతూ.. 'ఇంత మంచి ప్రాజెక్ట్‌లో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా. ప్రస్తుతం సుదీర్ఘమైన నెట్ షిఫ్ట్‌ల్లో షూటింగ్ జరుగుతుంది' అని చెప్పారు.



# శరవవేగంగా గేమ్ ఛేంజర్ షూటింగ్

**చిత్రంలో సన్నివేశం లీక్..నెట్టింట హల్‌చల్**

రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా 'గేమ్ ఛేంజర్' సినిమా చిత్రీకరణ జరుగుతున్నశరవేగంగా సాగుతోంది. శంకర్ ఈ సినిమాకి దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. రామ్ చరణ్ ఈ సినిమాలో రెండు పాత్రల్లో కనపడనున్నారని తెలుస్తోంది. ఒక పాత్రకి కియారా అద్వానీ కథానాయిక కాగా, ఇంకో పాత్రకి అంజలి కథానాయిక. ఈ సినిమాలో ఇంకా చాలామంది నటీనటులు వున్నారు, అందులో శ్రీకాంత్, ఎస్.జె. సూర్య, సునీల్, సముద్రఖని, జయరాం లాంటి వారు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మళ్ళీ వార్తల్లో వుంది. ఈసారి ఈ సినిమా చిత్రీకరణ జరుగుతుండగా ఈ సినిమా నుంచి లీకయిన సన్నివేశం ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో పంచె కట్టులో వున్న రామ్ చరణ్, శ్రీకాంత్ ని హగ్ చేసుకుంటూ వున్న సన్నివేశం లీకయింది. మెగా అభిమానులు ఈ సన్నివేశం చూసి, ఇది థియేటర్ లో అయితే అదిరిపోతుంది అని సామాజిక మాధ్యమాల్లో ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. మామూలుగా పెద్ద సినిమాలు చిత్రీకరణ జరుగుతున్నప్పుడు మొబైల్ ఫోన్స్ సెట్ పైకి తీసుకెళ్లనివ్వరు, కానీ మరి ఈ సన్నివేశం ఎలా లీకయిందో కూడా అర్థం కావటం లేదు అని చిత్ర యూనిట్ సభ్యులు అంటున్నారు.అయితే ఇదేమీ మొదటిసారి కాదని, ఇంతకు ముందు కూడా ఈ చిత్రం నుండి, అలాగే వేరే చిత్రాల నుండి కూడా ఇలా చిత్రీకరణ సమయంలో సన్నివేశాలు సామాజిక మాధ్యమాల్లో పెట్టారని అంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఎక్కువగా అవుట్ డోర్ లో చెయ్యడం వలన మొబైల్స్ పై కంట్రోల్ ఉండదని చెపుతున్నారు. ఏమైనా ఈ సినిమాపై అంచనాలు చాలా భారీగా వున్నాయి. రామ్ చరణ్ 'ఆర్ఆర్ఆర్' తరువాత చేస్తున్న సినిమా ఇదే కావటం, ఈ సినిమా అన్ని భాషల్లో విడుదల చేస్తూ ఉండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.




# దేవర ఎన్టీఆర్‌కు ప్రత్యేక మూవీ

**డైరెక్టర్ కొరటాల శివ కామెంట్స్**

కొరటాల శివ దర్శకత్వంతో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా 'దేవర'పై ఎన్టీఆర్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఆయన దీని గురించి మాట్లాడుతూ.. అభిమానులంతా కాలర్ ఎగరేసుకునేలాంటి సినిమా అని చెప్పడంతో ఆ అంచనాలు రెట్టింపయ్యాయి. తాజాగా దర్శకుడు చేసిన కామెంట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. ఓ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలో పాల్గొన్న కొరటాల శివ 'దేవర' గురించి మాట్లాడుతూ.. 'ఇటీవల తారక్ కూడా దీని గురించి మాట్లాడాడు. ఎన్టీఆర్‌కు, ఆయన అభిమానులకు ఈ సినిమా కచ్చితంగా ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రస్తుతానికి ఇంతకు మించి చెప్పలేను. త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయి' అన్నారు. దీంతో ఎన్టీఆర్ పుట్టినరోజు మే20 సందర్భంగా దీని నుంచి అప్‌డేట్ వచ్చే అవకాశముందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమవుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. కీలక పాత్రలో శ్రీకాంత్ కనిపించనున్నారు. తొలుత ఈ మూవీ మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.



# సలార్-2 తెరకెక్కించే పనుల్లో ప్రభాస్

**బిజీగా పలు చిత్రాల షూటింగ్**

ఏకకాలంలో రెండు మూడు సినిమాలతో ప్రయాణం చేయడంలో ప్రభాస్ రాటుదేలారు. కొన్నేళ్లుగా ఆయన ప్రయాణం అదే తరహాలోనే సాగుతోంది. చేస్తున్న సినిమా పూర్తవ్వక ముందే, మరో సినిమాని పట్టాలెక్కిస్తూ సమాంతరంగా ప్రాజెక్టుల్ని నడిపిస్తున్నారు. ప్రస్తుతం 'రాజాసాబ్' సినిమాలో నటిస్తున్న ఆయన... ఒప్పుకున్న మరో రెండు కొత్త చిత్రాల్నీ ఏకకాలంలో సెట్స్‌పైకి తీసుకెళుతున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ సినిమాని జులైలోనే ప్రారంభించనున్నారు. దీంతోపాటు, 'సలార్ 2' చిత్రీకరణకీ ప్రభాస్ పచ్చజెండా ఊపారు. వచ్చే నెల నుంచి ప్రభాస్ లేకుండానే 'సలార్2' చిత్రీకరణని మొదలు పెట్టనున్నారు. ఆయన జులై నుంచి ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొనున్నట్టు తెలిసింది. అంటే ఒకే నెలలో రెండు సినిమాలు షురూ అవుతాయన్నమాట. మరోవైపు 'రాజాసాబ్' చిత్రీకరణనీ పూర్తి చేయనున్నారు. ఈ ఏడాదిలోనే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానీ మొదలు పెడతారు. ఈ వరుస చూస్తుంటే.. అభిమానులు ఏళ్ల తరబడి ఎదురుచూసే అవసరం లేకుండా వెంట వెంటనే తన సినిమాలతో సందడి చేయనున్నారన్నమాట. జపాన్‌లో..: అగ్ర హీరో రజనీకాంత్ చిత్రాలతో జపాన్‌లో మొదలైన ఆదరణ.. క్రమంగా ఇతర చిత్రాలకూ దక్కుతోంది. ఆ జాబితాలో ఇప్పుడు 'సలార్' చేరనుంది. ప్రభాస్ హీరోగా.. పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రుతిహాసన్ కీలక పాత్రల్లో ప్రశాంత్‌నీల్ తెరకెక్కించిన చిత్రమిది. పలు భారతీయ భాషల్లో విడుదలై, ప్రపంచవాప్తంగా రూ.700 కోట్లు రాబట్టిన ఈ సినిమాని జులై 5న జపాన్‌లో విడుదల చేయనున్నట్టు ఆదివారం నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ప్రకటించింది. 'భారతీయ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సలార్' జపాన్ ప్రేక్షకుల కోసం జులై 5న అక్కడి థియేటర్లలో విడుదలవుతోంది' అంటూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వివరాలు తెలిపారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com